సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :62,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, గురువారం 19- 03 - 2026

## ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

- ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు.



ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని మిగతా 2లో

## పిల్లలను చంపే నేరస్థున్ని లేపేస్తాం: ఇరాన్

- ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



టెహ్రాన్: ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయన ప్రాణాలతో ఉన్నారా, లేరా? ఉంటే ఎందుకు బయిటకి రావడం లేదు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్ కీలక ప్రకటన చేసింది. మిగతా 2లో

## హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన గవర్నర్ హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు.



హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు. మిగతా 2లో

## ఇది మీ ప్రభుత్వం, నేను
# మీ సోదరుడిని

### ఐకమత్యమే అభివృద్ధికి ఇంధనం: సీఎం రేవంత్

### తెలంగాణలో గంగా-జమునా తెహజీబ్ వర్ధిల్లుతోంది

- చిన్నారులకు రంజాన్ కానుకలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి అజహరుద్దీన్. చిత్రంలో మంత్రి పొంగులేటి
- సంక్షేమ పథకాల్లో మైనారిటీలకు సింహభాగం.. వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.
- హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
- “ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం” అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు.



ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మిగతా 2లో

## “బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు”



- మోడీ, అమిత్‌షా కోసం పనిచేస్తా!
- ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత ఇళ్లు, పాత స్నేహితులు ఎప్పుడైనా వెళ్లొచ్చు, ఎప్పుడైనా రావొచ్చని వ్యాఖ్యానించారు.
- హైదరాబాద్‌లోని అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.
- బీజేపీ తనకు ఇంటిలాంటిదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత ఇళ్లు, పాత స్నేహితులు ఎప్పుడైనా వెళ్లొచ్చు, ఎప్పుడైనా రావొచ్చని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని మిగతా 2లో

## ఎల్‌పీజీ సంక్షోభంపై
# కేంద్రం అబద్దాలు చెబుతోంది

### ఎల్‌పీజీ సంక్షోభంపై రాజ్యసభలో రచ్చ

- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే ధ్వజం
- ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది.



న్యూఢిల్లీ: ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది. ఒకవైపు ఎల్‌పీజీ కొరతలేదని ప్రభుత్వం మిగతా 2లో

## పేదల ఇళ్ల కూల్చివేతపై అసెంబ్లీలో చర్చించాలి



- అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రస్తుతం బీజేపీ యే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో



## ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు.ఇరాన్ సైన్యం క్షేత్రస్థాయిలో దెబ్బతింటున్నప్పటికీ, తప్పుడు సమాచారాన్ని సృష్టించడంలో మాత్రం ఆరితేరిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా సముద్రంలో అమెరికా నౌకలపై దాడులు చేస్తున్నట్లు చూపిస్తున్న "కామికేజ్ బోట్లు" అసలు ఉనికిలోనే లేవని, అవన్నీ కేవలం ప్రపంచాన్ని నమ్మించడానికి సృష్టించిన భ్రమలని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమెరికాకు చెందిన విమానాలు, నౌకలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని అమెరికా రక్షణ వ్యవస్థలు సురక్షితంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక యుద్ధనౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్' సముద్రంలో మంటల్లో చిక్కుకున్నట్లు వస్తున్న దృశ్యాలు కేవలం AI సృష్టించిన "ఫేక్ న్యూస్" అని ట్రంప్ మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలపై 'దేశద్రోహం' కింద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ చైర్మన్ బ్రెండన్ కార్ ఇప్పటికే కొన్ని మీడియా సంస్థల లైసెన్స్‌లను సమీక్షించే పనిలో ఉన్నారని ఆయన వెల్లడించారు. ప్రజల సొమ్ముతో నడిచే ఎయిర్ వేవ్స్‌ను వాడుకుంటూ దేశానికి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలకు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## పిల్లలను చంపే నేరస్థుడ్ని లేపేస్తాం: ఇరాన్

బెంజిమిన్ నెతన్యాహు బ్రతికే ఉంటే ఎట్టిపరిస్థితుల్లో ఆయనను చంపి తీరుతామని హెచ్చరించింది.పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రస్తుతం నెతన్యాహు క్షేమంగా ఉన్నారా లేరా అనుమానాలు తీవ్రతరమవుతున్నాయి. ఇటీవలే ఆయన ప్రసంగంతో ఒక వీడియో వచ్చినా అది ఏఐ జనరేటెడ్ వీడియో అంటూ పలువురు కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది.ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ ప్రకటనలో " పిల్లలను చంపిన నేరస్థుడు బతికి ఉన్నాడో లేరో తెలియదు ఒక వేళ బతికి ఉంటే మేము పూర్తి శక్తితో అతనిని వెంటాడి చంపేస్తాము" అని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ తెలిపారు. అయితే అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభంలో ఇరాన్‌లోని ఓ బాలికల పాఠశాలపై దాడి చేశాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 180 కిపైగా అభం శుభం తెలియని పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కాగా ఈ దాడి అనుకోకుండా జరిగిందని అమెరికా చెబుతుండగా తెలిసే చేశారని ఇరాన్ అంటుంది. ఈ నేపథ్యంలోనే నెతన్యాహుని పిల్లలను చంపే నేరస్థుడు అని ఇరాన్ పిలుస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతుల్లా ఖమేనీని అంతం చేసిన ఇజ్రాయెల్ తదుపరి ఆ బాధ్యతలు స్వీకరించిన మోజ్తాబా ఖమేనీపైన దాడి చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల అధినేతలను లేపేస్తాం అని పరస్పరం హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఇప్పటి వరకూ ఈ యుద్ధంలో దాదాపు రెండువేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

## "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు"

అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ, బీజేపీ తనకు ఇంటిలాంటిదని పేర్కొన్నారు. "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు" అంటూ వ్యాఖ్యానించారు. పార్టీతో తన అనుబంధం కొనసాగుతుందని కూడా స్పష్టం చేశారు.అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అలాగే యోగి ఆదిత్యనాథ్ కోసం తాను పని చేస్తానని రాజాసింగ్ తెలిపారు. దేశ అభివృద్ధి కోసం వారు చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు ఇస్తానని చెప్పారు.బీజేపీ విధానాలు, సిద్ధాంతాల పట్ల తనకు గౌరవం ఉందని కూడా రాజాసింగ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యేల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది.రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆయన మాటలపై రాజకీయ వర్గాల్లో వివిధ రకాల వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు.

హాట్ టాపిక్‌గా మారారు. ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి మల్లారెడ్డి నేడు అసెంబ్లీ వద్ద క్లారిటీ ఇచ్చారు."నా వయసు ప్రస్తుతం 73 ఏళ్లు. ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు. మునిగిపోయే పడవలో ఎవరైనా ఎక్కుతారా? కాంగ్రెస్ పార్టీ ఒక మునిగిపోయే నావ లాంటిది. సీఎం రేవంత్ రెడ్డి 11 ఏళ్లు కాదు, 50 ఏళ్లు సీఎంగా ఉంటామన్నా ఆ పార్టీ మునిగిపోయే పడవే" అంటూ ఆ పార్టీలో చేరికను కొట్టిపారేశారు. ఇటీవల తన పెళ్లి రోజు వేడుకలకు ఆహ్వానించేందుకే రేవంత్ రెడ్డిని కలిశానని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆమె ప్రధాని మోదీ నాయకత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను ప్రశంసించడంతో పాటు, హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలన్న బీజేపీ డిమాండ్‌ను సమర్థించారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబం కాంగ్రెస్ వైపు కాకుండా బీజేపీ వైపు చూస్తోందా? అనే కొత్త చర్చ మొదలైంది. గతంలో ఆమె బీజేపీ అగ్రనేత బండి సంజయ్‌ను కలవడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.

## సినీ నటులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలి!



దీనిని నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.సినీ నటులు తప్పనిసరిగా డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్న తర్వాతే వారి సినిమాలను విడుదల చేయాలని సూచించారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ మూలాలు సినీ ఇండస్ట్రీలోనే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. అందుకే సినీ నటులు డ్రగ్స్ పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరు డ్రగ్స్ టెస్ట్‌కు నిరాకరిస్తే వారి సినిమాల విడుదలను నిలిపివేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా చేస్తే డ్రగ్స్ వినియోగంపై నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు.ఇక ప్రజాప్రతినిధుల విషయంలో కూడా కఠిన నిబంధనలు ఉండాలని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు సహా ప్రజాప్రతినిధులు ప్రతి 90 రోజులకు ఒకసారి తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు. టెస్ట్ చేయించుకోవడానికి ఎవరు నిరాకరిస్తే వారికి చట్టసభల్లోకి అనుమతి ఇవ్వకూడదని అన్నారు.ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అనిరుధ్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి, అందులో ఆయనతో పాటు ఏపీకి చెందిన ఓ ఎంపీకి కూడా డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నేడు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే మహమ్మారి మూలాలు ఎక్కువగా సినిమా పరిశ్రమలోనే కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అందుకే సినిమాల విడుదలకు ముందే నటీనటులందరికీ డ్రగ్స్ టెస్టులు నిర్వహించాలని, అందులో క్లీన్‌గా ఉంటేనే వారి సినిమాలను థియేటర్లలోకి అనుమతించాలని సంచలన ప్రతిపాదన చేశారు. కేవలం సినీ రంగమే కాదు, ప్రజాప్రతినిధులు కూడా సమాజానికి ఆదర్శంగా ఉండాలని... ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవడానికి నిరాకరించే ఏ ప్రజాప్రతినిధైనా సరే అసెంబ్లీలోకి అడుగుపెట్టనివ్వకూడదని అన్నారు.

## పేదల ఇళ్ల కూల్చివేతపై అసెంబ్లీలో చర్చించాలి



అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రస్తుతం బీజేపీ యే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు.అసెంబ్లీలో రైతుల సమస్యలు, రైతు భరోసా ఎగ్గొట్టిన అంశం, ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఏలేటి వెల్లడించారు. గుజరాత్ లో సబర్మతి నది అభివృద్ధికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తే.. తెలంగాణలో మూసీ పునరుద్ధరణ పేరుతో పేదల ఇళ్లను అక్రమంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందని, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. శాసనసభలో రేవంత్ సర్కారుపై పోరాటంలో బీఆర్ఎస్ వెనుకబడిందని, బీజేపీయే ప్రజల పక్షాన నిలబడుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని

ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు."ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం" అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. "మనం సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అన్ని మతాల వారు ఐక్యంగా ఉండాలి. కొందరు మన మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.తమ ప్రభుత్వం ముస్లిం సమాజానికి ఇచ్చిన పదవులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహ్మద్ అజారుద్దీన్‌కు కేబినెట్ మంత్రి పదవి, సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌కు ప్రభుత్వ సలహాదారు పదవితో పాటు, ఎనిమిది మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు. క్రీడాకారులైన మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్ల బహుమతి అందించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి విద్యా, ఉద్యోగావకాశాలకు బాటలు వేశారని గుర్తుచేశారుఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.తెలంగాణ గడ్డపై గంగా--జమునా తెహజీబ్ వర్ధిల్లుతోందని, అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండటమే రాష్ట్ర అభివృద్ధికి అసలైన ఇంధనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో మతపరమైన విభజనలకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడ అశాంతి నెలకొన్నా, మన రాష్ట్రంలో మాత్రం మత సామరస్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మైనారిటీల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయంగా, పరిపాలనలో పెద్దపీట వేస్తున్నామని సీఎం చెప్పారు. ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడిన మహమ్మద్ అజహరుద్దీన్‌ను మైనారిటీ శాఖ మంత్రిగా నియమించుకున్నామని, అదనంగా 8 మంది మైనారిటీ నేతలకు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లుగా అవకాశం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. దివంగత వైఎస్సార్ హయాంలో ముస్లిం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నేత షబ్బీర్ అలీ సేవలను గుర్తిస్తూ ఆయనను ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమించుకున్నామని తెలిపారు. ఆ 4 శాతం రిజర్వేషన్ల వల్లే వేలాది మంది ముస్లిం యువకులు డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచ వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటిన క్రికెటర్ సిరాజ్, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌లను డీఎస్పీలుగా నియమించడమే కాకుండా, వారికి భారీగా ఆర్థిక సాయం అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు. రంజాన్ కేవలం పండుగ మాత్రమే కాదు.. అది క్రమశిక్షణ, ఆత్మశుద్ధి మానవతా విలువలను గుర్తు చేసే పవిత్ర మాసం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక నెల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, తోటి వారికి సహాయం చేయడమే ఈ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని కొనియాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకంలో మైనారిటీలకు సింహభాగం దక్కేలా చూస్తున్నామని, తెలంగాణ అభివద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని, మీ దువా (ప్రార్థనలు) రాష్ట్రానికి రక్షణ కవచంలా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజహరుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, రాజ్యసభ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వేలాది మంది మైనారిటీ సోదరులు పాల్గొన్నారు. ఆయన చిట్‌చాట్ చేస్తూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తగిన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం పారిపోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు .ఈ నెల 30వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇందులో మూడు పండుగలు, రెండు ఆదివారాలు ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు. తాను ముందుకొచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.అంతకుముందు ఓనూరు గ్రామంలో పవన్ కల్యాణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కొళాయిని పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించారు. అలాగే స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అక్కడ ఉన్న చిన్నారులతో సరదాగా ముచ్చటించారు.ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు. కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం. పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం. కానీ, నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు.నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# ఆదివారం కూడా సభ పెట్టండి.. చర్చకు మేం రెడీ

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.తెలంగాణకు రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహంపై మేం అనేక సార్లు గళమెత్తామన్నారు. బ్యాక్ టేడ్ వేసి ఉత్తరాలు రిలీజ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇవాళ అసెంబ్లీ మీడియా హాల్ వద్ద మాట్లాడిన ఆయన.. గోదావరి జలాల్లో ఏపీ దోపిడీకి సిద్ధమవుతోందని తెలంగాణకు శాశ్వతంగా నష్టం చేసేలా సీడబ్ల్యూసీ చర్యలు ఉన్నాయన్నారు.జనవరి 30న జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మీటింగ్ మినిట్స్ పై ప్రభుత్వం స్పందించకుండా నిద్రపోతోందని ఆరోపించారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీనే జరగలేదని ఈ మినిట్స్ లో చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి అండ చూసుకునే ఏపీ రెచ్చిపోతందనిరాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెడతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన విషయంలో సభను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తామని ప్రకటించారు.మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ మంజూరు చేసిందని సీఎం సభలో చెప్పారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి డీపీఆర్ రాలేదని, లోన్ మంజూరు చేయలేదని ఆ బ్యాంకు స్టేట్‌మెంట్ ఇచ్చిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇక డ్రగ్స్ కేసుతో కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని, డ్రగ్స్ సంస్కృతికి బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు మీతో కలిసి వస్తారా.. అని ప్రశ్నించగా, తాము ఇవాళ అసెంబ్లీకి గులాబీ టీ-షర్టులు ధరించి వెళ్తున్నామని అన్నారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి సభకు వెళ్తున్నామని, దమ్ముంటే తాము పార్టీ మారలేదని చెబుతున్న వారంతా అక్కడి రావాలని హరీశ్ రావు అన్నారు.అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ (రాజూముఏవతీ ౹ాతీుయఃౕ ఖబఋౠతీ) నిష్పక్షపాతంగా వ్యవహరించాలని హరీశ్ రావు కోరారు. సభలో ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తమకు తగిన సమయం ఇవ్వడం లేదని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు.రైతు భరోసా ఇప్పటికే మూడు విడతలుగా బాకీ ఉందని తెలిపారు. బీఆర్ఎస్ (దీ-ూ) ఒత్తిడి చేయడం వల్లే రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వ పెద్దల నుంచి అధికారిక ప్రకటనలు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ఎట్టి పరిస్థితుల్లోనూ అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెట్టి తీరుతామని హరీశ్ రావు స్పష్టం చేశారు.ఏటా బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల చొప్పున 5 ఏళ్లలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పి మాట తప్పారని..బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల బీసీ వర్గాల ప్రజల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లు, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు మండల ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాసారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హరీశ్‌రావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు. బీసీ సంక్షేమం మాటల్లోనే తప్ప పనుల్లో కనిపించడం లేదని.. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోస పోయారని.. వారంతా ఇప్పుడు తిరగబడే కాలం వచ్చిందని హెచ్చరి ంచారు. అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగడుతానని చెప్పారు.ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ డిక్లరేషన్‌కు అతిగతి లేకుండా పోయిందన్నారు.

# ఎల్‌పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్ధాలు చెబుతోంది

చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఆందోళనగా కరంగా ఉందని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. దీంతో ప్రతిపక్ష నాయకుడు (ఎల్ఓపి) మల్లికార్జున్ ఖర్గే, జె.పి. నడ్డా మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది. జీరో అవర్ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, గల్ఫ్ యుద్ధం మరియు హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఎల్‌పిజి సరఫరాపై ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ కేంద్రంపై మండిపడింది. రాజ్యసభలో ఎల్‌పిజి సంక్షోభ అంశాన్ని లేవనెత్తిన మల్లికార్జున్ ఖర్గే సిలిండర్ల ప్యానిక్ బుకింగ్‌పై ఖర్గే విమర్శలు గుప్పించారు. ఎల్‌పిజి సమస్య మధ్యతరగతి, రెస్టారెంట్లు, హాస్టళ్లు , వాణిజ్య వినియోగ దారులను ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో, ఎల్‌పిజి లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. కేంద్ర పెట్రోలియం మంత్రి ఎల్‌పిజి కొరత లేదని లోక్‌సభలో ప్రకటించిన వైనాన్నిఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్న వాదనలు తప్పు అని వాస్తవాలు రుజువు చేస్తున్నామని మండిపడ్డారు.హోర్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని ఖర్గే ఆరోపించడంతో జీరో అవర్ సమయంలో ఘర్షణ చెలరేగింది.దేశవ్యాప్తంగా ఎల్‌పిజి సిలిండర్ల తీవ్ర కొరతకు ప్రభుత్వమే కారణమని ఖర్గే అన్నారు. మధ్యతరగతి , పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. రెస్టారెంట్లు, హాస్టళ్లు కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సి వచ్చిందని, ఎల్‌పిజి సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు.దేశంలో 60 శాతం ఎల్‌పిజి దిగుమతి అవుతుందని, ఇందులో 90 శాతం సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుంద న్నారు. ప్రపంచ చమురు సంక్షోభానికి దారితీసే కీలకమైన సముద్ర మార్గం ఇది అని అన్నారు. ఎల్‌పిజి సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈపరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు.అలాగే సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21 - 25 రోజులకు పెంచారు, ఇది, బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రభుత్వ పేలవమైన ప్రణాళిక నిదర్శనమని, ఇది విదేశాంగ విధానంపై కూడా ప్రశ్నలను లేవనెత్తుతుదని ఖర్గే మండిపడ్డారు. ప్రణాళిక లేకపోవడం పై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి దేశంలో ఎల్‌పిజి సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు.ఖర్గే విమర్శలతో సభలో వేడి రాజుకుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నడ్డా కూడా స్పందించారు.

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు

గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో న్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది.పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది.పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.పశ్చిమ బెంగాల్‌లో చొరబాటుదార్లను కాపాడేందుకే తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మండిపడ్డారు. చొరబాటుదార్ల కారణంగా రాష్ట్రంలో చాలాప్రాంతాల్లో జనాభా సమతూకంలో విపరీతమైన మార్పులు వచ్చాయని ఆందోళన వ్యక్తంచేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే బెంగాలీ హిందువులను మైనార్టీ లుగా మార్చేసిందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో లబ్ధి కోసం చొరబాట్లను ప్రోత్సహించిందని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు.రూ.18,680 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. రెండు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఓడరేవుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోల్‌కతాలో బహిరంగ సభకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నిర్వహించిన పరివర్తన్ యాత్ర ముగింపు సందర్భంగా ఈ సభ నిర్వహించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మమతా బెనర్జీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలపై దాడి చేసిందని ఆరోపించారు. ఈ అరాచక ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు.రాజకీయ మార్పు తీసుకురావాలని ప్రజలకు సూచించారు బెంగాల్ ఆత్మను కాపాడేందుకు, కట్ మనీ సంస్కృతిని అంతం చేసేందుకు, భయం నుంచి విముక్తి కోసం ఈ ఎన్నికలు జరగబోతున్నాయని స్పష్టంచేశారు. రాష్ట్ర భవిష్యత్తు విషయంలో ఈ ఎన్నికలు నిర్ణయాత్మక పోరాటమని అభివర్ణించారు. బెంగాల్‌లో జంగిల్ రాజ్ అంతం కాక తప్పదన్నారు. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా నుంచి చొరబాటుదార్ల పేర్లుతొలగిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. మృతి చెందినవారి పేర్లు కూడా తొలగించకూడదా? అని నిలదీశారు. తృణమూల్ కాంగ్రెస్ గూండాలు ఇన్నాళ్లూ ప్రజలను భయపెట్టారని, ఇక ఆ గూండాలే భయపడే రోజులు వచ్చాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు.ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు.ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఈ రంగంలో 9.39 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో రూ.8,744 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామని వెల్లడించారు. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కొత్తగా తమ ప్రభుత్వం 15.12 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, 3.38 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈగల్ ప్రత్యేక సంస్థ ద్వారా డ్రగ్ సమస్యలను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియామక బోర్డులను సంస్కరించినట్లు తెలిపారు. 67,763 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తెలిపారు.తెలంగాణ శాసనసభ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అసెంబ్లీ ఆవరణలో వైభవంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు, అసెంబ్లీ ఆవరణలోని మహాత్మా గాంధ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర నేతలు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇది రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. అస్సాంలోని సిల్చార్ వేదికగా శనివారం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన వృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న కొన్ని అంతర్జాతీయ శక్తుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక కీలుబొమ్మగా మారుతోందని ప్రధాని ఆరోపించారు. 'ప్రస్తుతం ప్రపంచమంతటా యుద్ధ వాతావరణం నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది.

# ఆర్టీసీ ప్రయాణికులకు షాక్.. ప్రత్యేక బస్సుల్లో ఛార్జీల పెంపు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




సంగారెడ్డి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** ఆర్టీసీ ప్రయాణికులకు షాక్.. ప్రత్యేక బస్సుల్లో ఛార్జీల పెంపు తెలంగాణ ఉగాది, రంజాన్ పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ షాకిచ్చింది. ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయించింది. మార్చి 17 నుంచి మార్చి 23వ తేదీ వరకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ స్పెషల్ బస్సులను తిప్పుతోంది. ఈ బస్సుల్లో అదనంగా 50% ఛార్జీలను వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. డీజిల్ ఖర్చులు, బస్సుల నిర్వహణకు అయ్యే ఖర్చుల కారణంగా ఈ ఛార్జీలను వసూలు చేయనున్నట్లు వెల్లడించారు

# విద్యార్థి యువజన ఉత్సవాలను జయప్రదం చేయండి

భగత్ సింగ్,రాజ్ గురు, సుక్కు దేవ్ అమరవీరుల పోస్టర్ ఆవిష్కరణ




సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** సదాశివపేట పట్టణంలో విద్యార్థి యువజన ఉత్సవాల సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివ పేట పట్టణంలో స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95వ వర్ధంతి ని పురస్కరించుకొని పట్టణంలో క్రీడా కార్యక్రమాలను నిర్వహించడంజరుగుతుంది . అలాగే బైక్ ర్యాలీను విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో పెద్ద ఎత్తున వీరి యొక్క పోరాట స్ఫూర్తిని సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బ్రిటిష్ ప్రభుత్వంపై భారతదేశానికి సంపూర్ణ స్వసంత్రం కావాలని విప్లవ మార్గంలో తిరుగుబాటు చేసిన ఉరికంబాన్ని ముద్దాడిన వీరులు చరిత్ర ను యువకుల్లోకి విద్యార్థుల్లోకి తీసుకెళ్లడం కోసం డివైఎఫ్ఐ సంఘంగా కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుంది . దీనికి ప్రజలు యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున ఆదరించి ఈ యువజన ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఊషు కరాటే జిల్లా అధ్యక్షులు ముజీబ్ మాస్టర్ చిన్న వెంకట్ కుమార్ మహేష్ నవీన్ రాజు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద ఆందోళన




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** సంగారెడ్డి మొక్కజొన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించి కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని చేతుల్లో మొక్కజొన్న కంకులు పట్టుకునిలిరైతులకు మద్దతుగా నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు సరైన మద్దతు ధర చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు డిమాండ్ చేశారు. అనంతరం గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోకి మొక్కజొన్న కంకులు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రైతుల సమస్యలనుపట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వర్షాలకు కూలిన ప్రాథమిక పాఠశాల భవనం




సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** సదాశివపేట మండలంలోని నాగులపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని నాగులపల్లి సర్పంచ్ విజయలక్ష్మి శివానందం గౌడ్ ఆరోపించారు. మంగళవారం నాడు కురిసిన వర్షానికి పాఠశాల అదనపు తరగతి గదులు పెచ్చులు ఊడడంతో పాటు మూత్రశాలలు కూలిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజావాణిలో రెండు మూడు సార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నూతన అదనపు తరగతి గదులు,మూత్రశాలలు నిర్మాణంలో అధికారులు చొరవ చూపలేదని విజయలక్ష్మి ఆరోపించారు. గ్రామంలో పాఠశాల అదనపు తరగతులు శిథిలావస్థలో ఉండటం వల్ల విద్యార్థులు పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారని వర్షం పడితే చాలు విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నాగులపల్లి గ్రామంలో పాఠశాల అదనపు తరగతి గదులు వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు.


# టిజి ఎస్ ఆర్ టి సి లో ఒకటి ఒకటి గా కట్ చేస్తున్నారు

కార్మికుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

అనారోగ్యాలతోబాధపడుతూ హాస్పిటల్ లో చేరిన డబ్బులు లేక అవస్థలు పడుతున్న ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు

ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి


TELANGANA STATE ROAD TRANSPORT CORPORATION
CIRCULAR NO.PD- 10/2026, DATED 17.03.2026
Sub:- FAMILY PLANNING - Abolition of the scheme of granting incentive increment to the officers and employees of TGSRTC who themselves or their spouses undergo sterilization (Family Planning) operation - Instructions issued - Reg.
CHIEF PERSONNEL MANAGER


TELANGANA LEGISLATIVE ASSEMBLY
ADJOURNMENT MOTION
Hyderabad.
To
The Secretary,
Telangana Legislative Assembly,
Hyderabad.

హైద్రాబాద్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** కార్మికులను మనసు క్షోభ కి గురి చేస్తున్న ప్రభుత్వం యాజమాన్యం ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకుంటే ఇంక్రిమెంట్ ఇచ్చే విధానం అన్ని ప్రభుత్వ రంగ శాఖ లో మరియు అన్ని కార్పొరేషన్ సంస్థ లో ఉంటుంది కాని ఇప్పటినుండి టీజీ ఎస్ ఆర్ టీ సి కార్మికులకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ కట్ చేసింది ఆర్ టి సి ఇది 17--3--2026 నుండి అమలు చేసింది రిటైర్ అయ్యి సంవత్సరం అయ్యిన తమకు రావలసిన బకాయిలు ఇప్పటి వరకూ అందలేక కార్మికులు మనోవేదనకు గురి అవుతున్నారూ కొందరు చనిపోతున్నారు ఇలాంటి జి ఓ లు రావడం తో మరింత వేదనకు గురి అవుతున్నారు ఇక కార్మికులను ఆదుకుని రక్షించేవారిక లేరా ఏ ప్రభుత్వం కాపాడదా. పి ఆర్ సి లేక ఇంకాప్మెంట్ లేక చనిపోవడం బిజరిగింది కార్మికులు దీనివల్ల కరెక్ట్ గా డ్యూటీ చేయలేకపోతున్నారు

# కెపిహెచ్బి డివిజన్ 4వ ఫేస్ లోని మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది...



కూకట్ పల్లి ,**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు ఈ రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష ఉండి అల్లాను ప్రార్థించి అల్లా కృపకు పాత్రులు అవుతారని.. అలాగే వారు జీవితంలో ఆయురారోగ్యాలతో ఆ అల్లా దయ ప్రజలందరిపై ఉండి సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో రామయ్య, షేక్ అబ్దుల్ అజీజ్, షేక్ అబ్దుల్ అక్బర్, షేక్ అబ్దుల్ అక్రం, షేక్ అబ్దుల్ ముక్రమ్, షేక్ అబ్దుల్ రజాక్, మహమ్మద్ అహ్మద్, అబ్దుల్లా, షేక్ నజీర్, నవీద్, అమీన్, షేక్ నబీ, షేక్ జమీర్ మరియు తదితరులు పాల్గొన్నారు....

# గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడాలి డిప్యూటీ కలెక్టర్కు వినతి పత్రం బేరి రామచందర్ యాదవ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించిన బేరి రామచంద్ర యాదవ్ వేదిక సభ్యులు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో గారికి ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎంఆర్ఓ డిప్యూటీ కలెక్టర్గారికి ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి ప్రహరీ గోడ లు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి పత్రం సమర్పించడం జరిగింది. గోపి నగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం మరియు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని దయచేసి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్ ఎమ్మెల్యే గారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మధ్యన పక్కన ఖాళీ స్థలం ఉంది కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసింది దయచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని మెమరండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుంది. ప్రభుత్వ స్థలాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా కాకుండా కాపాడాలని పదేపదే తమరితో విన్నవించుకుంటున్నామని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్ ఆర్గనైజింగ్ హరికృష్ణ చారి రవీంద్ర చారి సుభాష్ ,రవి చారి సతీష్ చారి పాల్గొనడం జరిగింది .

# డివిజన్ లో మౌలిక వసతులు కల్పించడమే నా లక్ష్యం... కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** శేరిలింగంపల్లి డివిజన్... సందయ్య నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానికవాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్ లోని ప్రతి కాలనీలలో, బస్తీల్లో గుంతలమయం లేకుండా సౌకర్యవంతమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి స్థానికవాసులకు వెసులుబాటుగా ఉండేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లను వేయిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విధ్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో అధిగమించామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుడి, బడి నిర్మించి స్థానిక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ.. అందులో భాగంగా సైయింట్ ఫౌండేషన్ ద్వారా సెమీ స్కిల్ సెంటర్ లో రెండు వేల పై చిలుకు మహిళలకు వివిధ కోర్స్ లలో శిక్షణ కల్పించి వారికీ ఉపాధి కల్పించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గాౡణజ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు బసవయ్య, కోదండరావు, సురభి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, సబినా కుమారి, నీలకంఠ రెడ్డి, సౌజన్య, కళ్యాణి, జయ, రాములమ్మ, కుటుంబరావు, నరసింహ రెడ్డి, నెంరామ్ చౌదరి, బలరాం వర్మ, సాంబశివరావు, శిరీష, డాక్టర్ మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అఫ్రీన్, లక్ష్మి జయలక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

-పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

-తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన.



కూకట్ పల్లి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరుబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు,స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు. ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా "ఈద్ కానుకల" పంపిణీ



శేర్లింగంపల్లి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం మజీద్ బండ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మైనారిటీ సోదరులకు అందించిన ఈద్ కానుకల పంపిణీ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డివిజన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జహంగీర్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ (టీంకు), ఇమ్రాన్, రిషి రాయ్, లావణ్ కుమార్, నాగరాజ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వారు తమ చేతుల మీదుగా స్థానిక ముస్లిం సోదరులకు ఈద్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా పండుగలను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నదే ప్రభుత్వ ఆశయమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి....



చింతల్ , **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 126 - జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన నలుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు డివిజన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్ష, నాయకుల చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నిరుపేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్సకోసం ఎదురుచూస్తున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారుల వివరాలు...

రూ.50,000/ - ఎనుముల ఆదిలక్ష్మి

రూ.75,000/ - యెన్నం భారతమ్మ

రూ. 2.00 లక్షలు - బోనం రామ సుబ్బారావు

రూ.75.000/ - కమ్మరి గౌతమి

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు మెట్ల శ్రీను, సయ్యద్ సాజీద్, ముంతాజ్ అలీ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుకు మద్దతుగా అసెంబ్లీ ముందు అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో..



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న రైతుకు మద్దతు ధర ఇచ్చి పంటను వెంటనే కొనాలని... రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కనికరం లేకుండా వ్యవహరిస్తుందని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న కనీస పరిజ్ఞానం కూడా లేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధ్వజమెత్తారు

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలానగర్ పోలీసుల అవగాహన కార్యక్రమం..!



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 18- మార్చ్ -26:** 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో 'సైబర్ క్రైమ్ - మాదక ద్రవ్యాల దుర్వినియోగం' పై అవగాహన కార్యక్రమం బాలానగర్ పరధిలోని విజన్ మోడల్ హై స్కూల్ లో నిర్వహించబడింది. కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారి తీస్తాయని ఏసీపీ అన్నారు. మాదకద్రవేయులకు దూరంగా ఉండి తమ ఉజ్వల భవిష్యత్తును సంరక్షించుకోవాలని అయన సూచించారు. యువతకు ఎంతో భవిష్యత్తు ఉందని ఈ క్రమంలో ప్రస్తుత సమాజంలో ఎంతో అప్రమత్తతగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఏసీపీ నరేష్ రెడ్డి సూచించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.. మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని, వాటి నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సీఐ రాజు సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం సైబరాబాద్ పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చైల్డ్ రైట్స్, పోక్సో చట్టాల గురించి, విద్యార్థుల పై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో సూచించారు. తదుపరి బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరని. ఇది ప్రమాద సమయాల్లో తలకు తీవ్రమైన గాయాలు కాకుండా, మెదడు దెబ్బతినకుండా రక్షిస్తుందని. హెల్మెట్ ధరించడం వల్ల మరణ ప్రమాదాన్ని 63-88% వరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఇది కేవలం చట్టపరమైన నియమం మాత్రమే కాదని, మీ కుటుంబ భద్రతకు బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ మోడల్ హై స్కూల్ కరెస్పాండెంట్ రాజేష్ బాబు, బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, స్థానిక నాయకులు పులి శివ కుమార్ గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, స్కూల్ టీచర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

గురువారం 19- 03 - 2026

# ఆ సినిమా ట్రైలర్ ఫేక్.. క్లారిటీ ఇచ్చిన అక్షయ్ కుమార్!



అక్షయ్ కుమార్ తాజాగా తనపై సృష్టించబడిన ఒక ఫేక్ వీడియో గురించి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా స్పందిస్తూ.." అదంతా ఫేక్..ఎవరు నమ్మకండి" అంటూ అసలు విషయాన్ని బయట పెట్టారు. మరి ఇంతకీ అక్షయ్ కుమార్ కి సంబంధించిన ఆ ఫేక్ వీడియో ఏంటి.. ? అక్షయ్ కుమార్ దానిపై ఏ విధంగా క్లారిటీ ఇచ్చారు? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో యూట్యూబ్లో,సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ గా మారడంతో దీనిపై తాజాగా స్పందించారు అక్షయ్ కుమార్.. "నేను వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు చక్కర్లు కొడుతున్న వీడియో పూర్తిగా ఫేక్ అని, అది ఏఐ ద్వారా రూపొందించబడింది.ఈ వీడియోని ఎవరు నమ్మకండి" అంటూ తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? అక్షయ్ కుమార్ తన పోస్టులో ఏం రాసుకొచ్చారు అనే విషయాన్నికొస్తే.. "ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో నా గురించి ఒక ఫేక్ వీడియో వైరల్ అవుతోంది. నేను మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు ఓ సినిమా ట్రైలర్ అంటూ రిలీజ్ చేసిన ఏఐ జనరేటెడ్ వీడియోలు చూశాను. ఇలాంటి వీడియోలన్నీ నకిలీవి.. అదంతా ఏఐ ఉపయోగించి సృష్టించబడ్డాయి. మరో దారుణం ఏంటంటే.. కొన్ని వార్త ఛానల్స్ అయితే ఇవి ఏఐ ద్వారా క్రియేట్ చేసినవా.. లేక నిజమేనా అని నమ్మకుండానే వాటిని వైరల్ చేస్తున్నారు.. ప్రస్తుత కాలంలో ఈ మోసపూరితమైన తప్పుదారి పట్టించే కంటెంట్ ఏఐ ద్వారా చాలా వేగంగా సృష్టించబడుతుంది.. ఏదైనా సమాచారం వస్తే అది నిజమని ధృవీకరించిన తర్వాత మాత్రమే వాటిని మీడియా ఛానల్ ప్రచురించాలి అని నేను ఆ మీడియా సంస్థలను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను" అంటూ తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.. ఇక అక్షయ్ కుమార్ పెట్టిన పోస్ట్ తో అది ఏఐ వీడియో అని అందరికీ క్లారిటీ వచ్చింది.. అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు! ఇక అక్షయ్ కుమార్ నటించిన తాజా మూవీ జాలి ఎల్ఎల్బి-3..ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. సుభాష్ కపూర్ డైరెక్షన్ చేసిన ఈ సినిమా కోర్టు రూమ్ కామెడీ డ్రామా జానర్ లో తెరకెక్కుతోంది.. ఈ మూవీ జాలి ఎల్ఎల్బి సిరీస్ మూడో భాగం.. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ అర్షద్ వార్సీ, సౌరబ్ శుక్లా, అమృత్ రావులు ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక త్వరలోనే ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఏది ఏమైనా అక్షయ్ కుమార్ పై ఇలాంటి ఫేక్ వీడియోలు క్రియేట్ చేయడంతో ఆయన అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే ఏకంగా.. ఏఐ జనరేటర్ వీడియో అయినా చాలా బాగా చేశారు కదా భయ్యా అంటూ కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం.

## అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు!

టాలీవుడ్ లో గత కొన్ని సినిమాలుగా ఏ సినిమాకీ లేని హైప్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన ఓజి సినిమాకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ సినిమా అని ఏ ముహూర్తాన అనౌన్స్మెంట్ వచ్చిందో కానీ అప్పట్నుంచే ఆ సినిమాపై అందరికీ భారీగా అంచనాలు పెరిగిపోయాయి. అసలే పవన్ ప్రాపర్ కమర్షియల్ మూవీ చేసి చాలా కాలమవుతుండగా, ఇప్పుడు ఓజి అలానే తెరకెక్కడం ఫ్యాన్స్ కు మొదటి నుంచి మంచి కిక్కిస్తూ వచ్చింది. సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది! కాస్త ఆలస్యంగా రిలీజైన ఓజి ట్రైలర్ సెప్టెంబర్ 25న ఓజి రిలీజ్ కానుంది. విడుదల దగ్గర పడుతున్న నేపథ్యంలో రీసెంట్ గా మేకర్స్ ఓజి ట్రైలర్ ను రిలీజ్ చేశారు. చెప్పిన టైమ్ కు ఓజి ట్రైలర్ రిలీజ్ కాకపోవడంతో అసలు ట్రైలర్ లేకుండా నేరుగా థియేటర్లో సినిమా చూడటమే అని అందరూ ఫిక్సై పోయి ట్రైలర్ పై ఆశలు వదులుకున్న టైమ్ లో మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఓజి ట్రైలర్ ను డీకోడ్ చేస్తున్న నెటిజన్లు రిలయన్స్ లో రెండు సంచలనాలు! ట్రైలర్ రిలీజ్ చేయడం ఆలస్యం.. ఫ్యాన్స్ దాన్ని ఫ్రేమ్స్ గా విడదీసి విశ్లేషించి, రకరకాల యాంగిల్స్ లో చూసి సినిమాలోని సీక్రెట్స్ ను బయటపెట్టే ప్రయత్నం చేశారు. నెటిజన్ల విశ్లేషణలో భాగంగా వారికో హింట్ దొరికింది. అదే వాజి ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్పోర్ట్స్ అనే బోర్డ్. షిప్ యార్డ్ కంటైనర్ మీద ఈ బోర్డు చూసి ఓజికి, సాహో సినిమాకీ లింక్ ఉందని అంటుంటే, ఇంకొందరు ఏకంగా స్టోరీలు అల్లేస్తున్నారు. మరికొందరైతే ఇంకో అడుగు ముందుకేసి ఈ సినిమాలో ప్రభాస్ క్యామియో కూడా ఉంటుందని వార్తలు పుట్టిస్తున్నారు. అయితే మొదట్నుంచి కూడా సుజిత్ గత సినిమా సాహోకీ, ఓజితో లింక్ ఉందని, సుజిత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగానే సుజిత్ ఓజిని తెరకెక్కించారని వార్తలు వినిపించాయి. అయిత్ ఇన్సైడ్ టాక్ ప్రకారం, ఓజికి, సాహోకి లింక్ ఉందనే తెలుస్తోంది. కాకపోతే ఓజిలో ప్రభాస్ కానీ ఆ సినిమాలోని ఏ పాత్రా క్యామియో కానీ ఉండదని అంటున్నారు. ఒకవేళ ఈ వార్త నిజమై, సుజిత్ ఓజి, సాహో మధ్య లింక్ పెడితే మాత్రం ఓజి కలెక్షన్ల పరంపరను ఆపడం కష్టమే అవుతుంది. సెప్టెంబర్ 24వ తేదీ రాత్రి 9 గంటల నుంచే ఓజికి ప్రీమియర్లు వేయడానికి మేకర్స్ ప్లాన్ చేసుకుంటున్న విషయం తెలిసిందే.



# ఫలించిన ప్రేక్షకుల డిమాండ్..
# మిరాయ్ లో వైబ్ సాంగ్.. మేకర్స్ ప్రకటన!



కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన మూవీ మిరాయ్. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 5న విడుదలై ఎంత మంచి రెస్పాన్స్ దక్కించుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా చూసిన చాలామంది ప్రేక్షకులు పూనకం వచ్చినట్లు సినిమా బ్లాక్ బస్టర్.. ఎక్స్ట్రాడినరీ..అంటూ ఫస్ట్ షో తోనే రివ్యూలు ఇచ్చేశారు. అంతేకాదు ఒక యంగ్ హీరో,యంగ్ డైరెక్టర్ ఇంత గొప్ప సినిమా చేయడం నిజంగా అద్భుతమే అని రివ్యూ కూడా ఇచ్చారు. అలాగే ఇందులో విలన్ గా నటించిన మంచు మనోజ్ యాక్టింగ్ కి కూడా మంచి మార్కులే పడ్డాయి.అలా మిరాయ్ మూవీని ఎంతోమంది ఆదరించారు. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? అయితే మిరాయ్ మూవీ చూసి అందరూ ఎంతో హ్యాపీగా ఫీల్ అయినప్పటికీ ఒక విషయంలో మాత్రం చాలా బాధతో థియేటర్ల నుండి బయటకు వచ్చారు.ఆ ఒక్కటి ఉంటే సినిమా నెక్స్ట్ లెవెల్ అని తమ అభిప్రాయాలు పంచుకున్నారు. మరి ఇంతకీ ఆ ఒక్కటి ఏంటంటే .. "వైబ్ ఉందిలే" సాంగ్.. మిరాయ్ సినిమా విడుదలకు ముందే వైబ్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాట మిరాయ్ మూవీకి పెద్ద ప్లస్ అయింది. ఎక్కడ చూసినా కూడా వైబ్ ఉందిలే పిల్లా అనే పాటనే మారుమ్రోగిపోయింది. అలా విడుదలకు ముందే అందరి నోళ్లలో నానిన వైబ్ ఉందిలే పిల్లా అనే పాట ఫుల్ వీడియోని థియేటర్లలో చూడొచ్చని ఫ్యాన్స్ ఎంతగానో ఎగ్జైట్ అయ్యారు. కానీ తీరా థియేటర్లకు వెళ్లి చూసిన అభిమానులకి నిరాశే కలిగింది. ఎందుకంటే ఈ సినిమా నిడివి ఎక్కువ ఉండడం వల్ల ఇందులో నుండి వైబ్ ఉందిలే పిల్లా పాటను చిత్ర యూనిట్ తొలగించేసింది. అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు! దాంతో సినిమా చూసిన ప్రేక్షకులు అంతా బాగానే ఉంది కానీ వైబ్ ఉందిలే పిల్లా పాట ఉంటే మరింత బాగుండు అంటూ కామెంట్ చేశారు. అయితే ఇది ఒకరిద్దరు చెప్పిన మాటలు అయితే కాదు. ప్రపంచవ్యాప్తంగా సినిమా చూసిన వాళ్ళందరూ వైబ్ ఉందిలే పిల్లా పాట సినిమాలో యాడ్ చేస్తే బాగుండు అని కోరుకున్నారు. దీంతో ప్రేక్షకుల డిమాండ్ మేరకు ఈ సినిమాలో తాజాగా వైబ్ ఉందిలే పిల్లా అనే సాంగ్ ని యాడ్ చేశారు చిత్ర యూనిట్. తాజాగా దీనికి సంబంధించి విషయాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. %టూశ్రీంశీ =ఝుం% - సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది! "మీరు ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైబ్ వచ్చేసింది.చాట్ బస్టర్ వైబ్ ఉంది పాట ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చేసింది.. బిగ్ స్క్రీన్ పై మిరాయ్ మూవీని చూస్తున్న వాళ్ళందరూ ఈ వైబ్ ఉంది పాటని ఎంజాయ్ చేయండి".. అన్నట్లుగా మేకర్స్ పోస్ట్ పెట్టారు. అలా మిరాయ్ మూవీలో వైబ్ ఉందిలే పిల్లా అనే పాట ఈరోజు నుండి థియేటర్లలో యాడ్ చేస్తున్నట్టు మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు.దీంతో ఈ విషయం తెలిసిన ఫ్యాన్స్ తెగ సంబర పడిపోతున్నారు. అంతేకాదు ఇప్పటికే మిరాయ్ సినిమా చూసిన చాలా మంది ప్రేక్షకులు మళ్లీ వైబ్ ఉందిలే పిల్లా పాట చూడడం కోసమైనా టికెట్లు బుక్ చేసుకొని.. ఈ పాట ను థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ పొందడం కోసం మళ్ళీ థియేటర్లకు క్యూలు కడుతున్నారు.

# మామ్ అయిన తర్వాత మొదటి చిత్రం!



బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన తర్వాత మునుపటి లా స్పీడ్ గా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. అటుపై బేబి జన్మించడంతో పాపాయికే ఎక్కువ సమయం కేటాయించింది. వెండి తెరపై సోనమ్ కపూర్ కనిపించి రెండేళ్లు అవుతుంది. బ్లైండ్ తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైంది. క్యామియో పాత్రల్లో కూడా కనిపించలేదు. పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కే బాండ్ అయింది. మరి ఇక అమ్మడు సినిమాలు చేయదా? నటనకు రిటైర్మెంట్ ఇచ్చేసిందా? అంటే అబ్బే అలాంటిదేమీ లేదంటూ తాజా అప్ డేట్ అందించింది. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? కుమారుడి కోసమే సమయమంతా: ఈ గ్యాప్ కి గల కారణాన్ని రివీల్ చేసింది. బలమైన పాత్రల్లో మాత్రమే కనిపించాలనే కారణంగానే దూరంగా ఉన్నట్లు తెలిపింది. కొంత కాలం విరామం వచ్చినంత మాత్రాన ఎంపికల్లో ఎలాంటి తేడా ఉండదని స్పష్టం చేసింది. తల్లిగా వీలైనంత సమయాన్ని కుమారుడి కోసం కేటాయించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జీవితంలో అవి ఎంతో అద్భుతమైన క్షణాలుగా భావించానంది. సినిమాలకు దూరమైనా ఈ అనుభూతి మాత్రం ఎంతో గొప్పగా ఉందంది. ఈ దశ తనని మరింత బలంగా మార్చిందన్నారు. %టూశ్రీంశీ =ఝుం% - అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు! సినిమా వివరాలు గోప్యంగా సహనంతో ఉండటం నేర్పించింది. నాలో బలహీనతలు తెలుసుకోవడానికి ఇది సరైన సమయంగా అనిపించింది. మళ్లీ కెమెరా ముందుకు రావడానికి సిద్దంగా ఉన్నాను. అమ్మ అయిన తర్వాత నా తొలి చిత్రం ఇదే ఏడాది ఆఖర్లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. దీంతో సోనమ్ కపూర్ కంబ్యాక్ అధికారికంగా కన్ఫమ్ అయింది. అయితే ఆ సినిమా ఏంటి? ఏ హీరో సరసన నటిస్తుంది? దర్శకుడు ఎవరు? నిర్మాణ సంస్థ ఇలాంటి వివరాలేవి రివీల్ చేయలేదు. వాటి ప్రకటనకు ఇది సరైన సమయం గా భావించలేదు. అతి త్వరలోనే ఆ వివరాలు కూడా బయటకు వచ్చే అవకాశం ఉంది. సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది! తండ్రికి తగ్గ తనయగా: అనీల్ కపూర్ వారసురాలిగా సోనమ్ కపూర్ బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అటుపై ప్రేమ్ రతన్ ధన్ పాయో%-, -%వీర్ ది వెడ్డింగ్%-, -%ప్యాడ్ మాన్%-% లాంటి ఎన్నో చిత్రాల్లో నటించి హిట్లు అందుకుంది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. కెరీర్ పీక్స్ లో ఉండగానే వివాహం చేసుకుంది. అటుపై బిడ్డ పుట్టడం అన్నీ అమ్మడి కెరీర్ లో వేగంగా జరిగిపోయాయి.

# సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది!







అందమైన చీర రవికెలో హృదయాలను కొల్లగొట్టడంలో క్లాసిక్ డే నటీమణులకు ఉన్న ప్రత్యేకతే వేరు. ఆ రోజుల్లో చీరకు ప్రాధాన్యత అధికం. చాలా మంది సీనియర్ నటీమణుల బాటలో శ్రీదేవి కూడా చీర ధరించి ఎక్కువగా వేదికలపై ప్రత్యేకంగా కనిపించేవారు. చీరలో శ్రీదేవి అందం, అభినయం గురించి ఎక్కువగా యువతరం వర్ణించడంలో బిజీగా ఉండేది. ఇటీవల హోంబౌండ్ సినిమాను 2026 ఆస్కార్స్ లో ప్రమోట్ చేస్తున్న సమయంలో కొలీగ్ జిమ్ సరాఫ్ తో కలిసి కనిపించింది.. ఆ సమయంలో కళ్లన్నీ జాన్వీ కపూర్ ధరించిన నావీ బ్లూ శారీపైనే. చీరలో జాన్వీ ఎంతో మగ్ధ మనోహరంగా కనిపించింది. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? అయితే ఈ చీరకు ఓ ప్రత్యేకత ఉంది. ఇద చీరలో జాన్వీ తల్లిగారైన శ్రీదేవి 2017లో విరాట్ కోహ్లీ- అనుష్క శర్మ జంట విందు కార్యక్రమంలో కనిపించారు. ఇప్పుడు మళ్లీ ఆ చీరను ధరించి హోంబౌండ్ ఈవెంట్ కి రావడం ఆసక్తిని కలిగించింది. జాన్వీ కపూర్ వీలున్న ప్రతి వేదికపైనా మామ్ శ్రీదేవిని గుర్తు చేస్తూనే ఉంది. సందర్భానుసారం తన తల్లిగారిని స్ఫురణకు తెచ్చుకునేలా అభిమానులకు రిమైండ్ చేస్తోంది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హోంబౌండ్ కి క్రిటిక్స్ నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. ఆస్కార్ బరిలో ఈ చిత్రం అవార్డును కొల్లగొట్టాలని జాన్వీ అభిమానులు కోరుకుంటున్నారు. ఓ గ్రామానికి చెందిన ఇద్దరు బాల్య స్నేహితులు పోలీసులు కావాలని కలలు కంటారు. కానీ కులమతాల కారణంగా ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు? అనే సామాజిక ఇతివృత్తం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈనెల 26న ఈ చిత్రం విడుదల కానుంది.